

పుట్టలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విగ్రహం

కొడిపల్లి నవంబర్ 21 ప్రజా జ్యోతి:

మెదక్ జిల్లా కొడిపల్లి మండలంలోని దేవులపల్లి గ్రామంలో పుట్టలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విగ్రహం బయటపడింది.గ్రామానికి చెందిన జింక శ్రీశైలం కు గత కొద్ది రోజులుగా కలలో కి వచ్చి గ్రామ శివారులోని నరసింహ స్వామి గుట్ట పై ఉన్న పుట్టలో ఉన్నాను అని చెప్పినట్టు అనిపించేది. శనివారం శుక్రవారం రాత్రి కూడా కల రావడంతో శనివారం వెళ్లి చూడగా ఏడు తలల శేషనాగు తో, లక్ష్మి దేవి సమేతంగా వెలసి ఉన్న విగ్రహం బయటపడింది.

వివరాలు 2లో

సంగారెడ్డి మెదక్

ఆదివారం 22 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:14

వెట్‌ల్యాండ్ లను పరిరక్షించాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

శనివారం మెదక్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వెట్‌ల్యాండ్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా జిల్లాలోని తడి భూముల (వెట్‌ల్యాండ్స్) పరిరక్షణ, అభివృద్ధి, నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... వెట్‌ల్యాండ్స్ యొక్క పర్యావరణ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వాటిని కాలుష్యం బారిన పడకుండా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.తడి భూముల ఆక్రమణలను అరికట్టడంతో పాటు, నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వెట్‌ల్యాండ్స్ పరిసర ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

వివరాలు 2లో



సీసీ కెమెరాలతో నేరాలకు చెక్ పెట్టవచ్చు

- ప్రతి వార్డులో కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి

- మెదక్ పట్టణంలోని 21వ వార్డులో సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ -డి.వి. శ్రీనివాస రావు



నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ పట్టణంలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం ప్రతి వార్డులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని 21వ వార్డులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు.

వివరాలు 2లో



ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కొడిపల్లి నవంబర్ 21 ప్రజా జ్యోతి:

ఇందిరమ్మ ఇండ్లు అందరూ సద్వినియం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవాలి అన్నారు.

వివరాలు 2లో

వెట్‌ల్యాండ్ లను పరిరక్షించాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మొదటిపేజీ తరువాయి



వెట్‌ల్యాండ్స్ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నిబంధనల ప్రకారం వాటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.సమావేశానికి హాజరుకాని ఇరిగేషన్ శాఖ అధికారికి మెమో ఇవ్వాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై చర్యలు తీసుకోవాలని పై అధికారులకు రిపోర్ట్ పంపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీ అధికారి జోజి, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులు, అటవీ శాఖ సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





సీసీ కెమెరాలతో నేరాలకు చెక్ పెట్టవచ్చు

మొదటిపేజీ తరువాయి

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తాయని, నేరాలు జరిగిన తర్వాత నిందితులను గుర్తించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తుగా అరికట్టడానికి కూడా దోహదపడతాయని తెలిపారు. పోలీసులతో పాటు ప్రజలు భాగస్వాములైనప్పుడే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రతి కాలనీ, ప్రతి వార్డులో సీసీ కెమెరాల ఏర్పాటును సామూహిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో ఇదే తరహాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకుప్రజాప్రతినిధులు, వ్యాపారులు, కాలనీ సంక్షేమ సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని మరింత సురక్షితంగా తీర్చిదిద్దాలని కోరారు.21వ వార్డులో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపిన కౌన్సిలర్ పబ్బ రాజమణిని జిల్లా ఎస్పీ శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి, వైస్ చైర్మన్ నరేష్, సీఐలు మహేష్, సందీప్ రెడ్డి, కౌన్సిలర్ పబ్బ రాజమణి, ఇతర కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన - ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

మొదటిపేజీ తరువాయి



అనంతరం 4 లక్షలు 8 వేలు విలువ గల 13 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కౌడిపల్లి గ్రామం 10 వ వార్డు కు రెండు చెక్కులు మంజూరి చేయించిన వార్డు సందీప్ కుమార్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామా గౌడ్, సర్పంచ్ లు కుద్బుద్దిన్, రవి యాదవ్, కోల శ్రీను, ధనలక్ష్మి , పట్లూరి శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ రామాంజనేయులు,అనిల్, నాయకులు మహిపాల్ రెడ్డి, నాయి కోటి లింగం, నాయకోటి శ్యాంసుందర్, శేఖర్ కొండల్ రెడ్డి, సాయ గౌడ్, కౌడిపల్లి మండల యూత్ అధ్యక్షులు మంగలపర్తి సందీప్ కుమార్, పోల నవీన్,తోపాటు బి ఆర్ ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పుట్టలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విగ్రహం

మొదటిపేజీ తరువాయి



అని శ్రీశైలం, గ్రామస్థులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ మంగళపర్తి శ్రీకాంత్ , పంచాయతీ కార్యదర్శి అఖిల్, చుట్టు పక్కల గ్రామస్థులు అక్కడికి చేరుకుని కొబ్బరి కాయలు కొడుతూ, పూజలు చేస్తూరూ. లక్ష్మీ నరసింహ స్వామి గ్రామంలో వేసినందుకు సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

త్రిబుల్ ఆర్ జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలి

- భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి:

రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం





అందించాలి -- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మెదక్ జిల్లా పరిధిలో రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో ఆర్డీవోలు, తాహసిల్దార్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రోడ్డు నిర్మాణాల కోసం భూములు కోల్పోతున్న రైతులు, భూ యజమానులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భూసేకరణ, భూముల విలువ నిర్ధారణ, పరిహారం చెల్లింపు ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పరిహారం అందించాలని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులకు భూసేకరణ ప్రక్రియ కీలకమైనందున అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పనుల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీవోలు రమాదేవి, భావయ్య, ఏడి సర్వే కిషన్, తాహసిల్దారులు శ్రీనివాస్, కమలాద్రి, రజని, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి ఇసుక తరలింపు పై చట్టరీత్యా చర్యలు తప్పవు

- తాసిల్దార్ శ్రీనివాస చారి

నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా కొల్చారంమండల వ్యాప్తంగా అనుమతులు లేకుండా మట్టి ఇసుక అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు చేపడతామని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి హెచ్చరించారు. ఇప్పటికే మంజీరా పలు వాగుల తీరాల్లో జెసిబి ద్వారా టెన్చింగ్ వేయడం జరిగిందని అక్రమ విష్కరణ పాల్పడిన, అనుమతులు లేకుండా మట్టిని తరలించినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అనుమతులు లేకుండా అక్రమాలకు పాలు పడితే తహసిల్దార్ కార్యాలయానికి సమాచారం అందించాలని వెంటనే అట్టి వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



తహసిల్దార్ శ్రీనివాస చారి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో అర్హులైన లబ్ధిదారుల నమోదు







ప్రక్రియను ఎలాంటి తప్పులకు తావులేకుండా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అధికారులు ప్రతి లబ్ధిదారుడి వివరాలను సంబంధిత పోర్టల్లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ నంబర్ కీలకమని, ఈ వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని తెలిపారు.ఎవరి పేరుపై జీవిత బీమా నమోదు చేయించుకోవాలనుకుంటున్నారో కుటుంబ సభ్యుల నుంచి స్పష్టమైన వివరాలు సేకరించాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే బీమా పొందే అవకాశం ఉన్నందున అర్హులైన వ్యక్తిని కుటుంబ సభ్యుల సమ్మతితోగుర్తించాలన్నారు. బీమా నమోదు చేసుకునే వ్యక్తి తప్పనిసరిగా నమోదు కేంద్రానికి స్వయంగా హాజరుకావాలని స్పష్టం చేశారు.అదేవిధంగా నామినీ వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పోర్టల్లో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులో ఒక్క వ్యక్తి మాత్రమే ఉన్న కుటుంబానికి ఈ పథకం కింద బీమా నమోదు చేసుకునే అవకాశం లేదని తెలిపారు.నెల రోజుల వ్యవధిలో బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్దేశిత గడువులోగా అర్హులైన లబ్ధిదారులందరి నమోదు పూర్తయ్యేలా స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, ఈ డి యం సందీప్ లు పాల్గొన్నారు.

ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఎల్దుర్తి మండలం, ఎల్దుర్తి గ్రామానికి చెందిన మావూరి సత్తయ్య కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2,00,000 (రెండు లక్షల రూపాయల) ఎల్ఓసీ ఆర్థిక సహాయాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



వరి కోత అనంతరం వరిగడ్డిని కాల్చవద్దు

- నేల సారాన్ని కాపాడండి

- రైతులకు ఏడిఏ పుణ్యవతి సూచన్న

కౌడిపల్లి నవంబర్ 21 ప్రజా జ్యోతి:

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో వరిపంట కోత అనంతరం రైతులు పొలాల్లో మిగిలిన పంట అవశేషాలు (వరిగడ్డి) కాల్చవద్దని ఏడీఏ పుణ్యవతి సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించడంతో పాటు భూమి సారం తగ్గిపోతుందని, పర్యావరణం కలుషితమవుతుందని ఆమె తెలిపారు. పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం లేదా కంపోస్టుగా తయారుచేసి సేంద్రియ ఎరువుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఇలా చేయడం వల్ల నేలలో సేంద్రియ కర్బనం పెరిగి భూసారం మెరుగుపడుతుందని వివరించారు. అంతేకాకుండా పంట అవశేషాలను పశువుల మేతగా, ఇతర వ్యవసాయ అవసరాలకు కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వెలువడే పొగ గాలి కాలుష్యానికి కారణమవడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. రైతులు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పంట అవశేషాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వప్న, ఏఈఓ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



మహిళలు స్వయం శక్తి తో ఎదుగడమే మెదక్ మిల్లీ అసోసియేషన్ ఉదేశ్యం....

- అసోసియేషన్ జనరల్ సెక్రటరీ

డాక్టర్ సోఫీ,సభ్యులు రియాజ్...







కొల్చారం, నవంబర్ 21(ప్రజాజ్యోతి)

మహిళల పై కుటుంబ భారం మొత్తం ఉంటుందని, మహిళలు తమ కళ్ళపై తాము నిలబడి స్వయం శక్తి తో ఎదుగలనేదే మెదక్ మిల్లీ అసోసియేషన్ ఉదేశ్యం అని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఉమర్ ఖాన్, జనరల్ సెక్రటరీ సుజాత అలీ , సభ్యులు రియాజ్ అన్నారు. శనివారం నాడు కొల్చారం గ్రామంలోని బాబా గార్డెన్స్ లో మెదక్ మిల్లీ అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం లో శిక్షణ పూర్తి చేసిన మహిళకు సర్టిఫికెట్ ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ మిల్లీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఉమర్ ఖాన్,జనరల్ సెక్రటరీ సోఫీ సుజాత అలీ, సభ్యులు,సుప్రీం బాడీ జాఫర్ ఉల్లా తహర్ ,షేక్ ఫజల్ అహ్మద్ , అడ్వకేట్, రియాజ్ (రియాజ్) లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొల్చారం గ్రామంలో గత మూడు నెలల నుండి మెదక్ మిల్లీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగిన కుట్టుశిక్షణ శిబిరం విజయవంతంగా పూర్తి అయింది.కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్నా 44 మంది మహిళలకు అసోసియేషన్ సభ్యులు సర్టిఫికెట్ లను అందచేశారు. ఈ సందర్భంగా మహిళలు కుట్టు శిక్షణ పూర్తి చేసుకొని తాము సొంతగా కుట్టిన వివిధ రకాల దుస్తువులు ప్రదర్శనగా ఉంచారు కార్యక్రమం లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్నా మహిళలు తమ అనుభవాలు, అనుభూతులు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా మెదక్ మిల్లీ అసోసియేషన్ కుట్టు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. భవిష్యత్తు లో కూడా కొల్చారం లో మెదక్ మిల్లీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెహిందీ డిజైన్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ మిల్లీ అసోసియేషన్ సభ్యులు సయ్యద్ సదాత అలీ, మహమ్మద్ రియాజొద్దీన్ ,సిద్ధిక్ మైయొద్దిన్, అబ్బాస్, సద్దాం,ఆఫ్సర్ , ఇంస్టాక్టర్ హైమది బేగం , సెంటర్ ఇంచార్జి సానియా సమేరా , స్థానిక మైనార్టీ లు, మస్జిద్ ఇమాం గౌస్ అల్లం , ఖదీర్, షాబోద్దీన్, సమీర్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తవ్వకాలపై అటవీ శాఖచర్యలు రెండు ఇమ్మర్షన్ మోటార్లు స్వాధీనం

- జిల్లాఅటవీ అధికారి జోజి

నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



మెదక్ జిల్లా అటవీ అధికారి జోజి, ఐ ఎఫ్ ఎస్ ఆదేశాల మేరకు, మెదక్ రేంజ్ పరిధిలోని పాథూర్ సెక్షన్, ఔసులపల్లి బీట్, కంపార్ట్‌మెంట్ నం. 137లో రిజర్వ్ ఫారెస్ట్‌కు ఆనుకొని ఉన్న వాగుల్లో అక్రమ ఇసుక తవ్వకాలు, వడపోతకు ఉపయోగిస్తున్న రెండు ఇమ్మర్షన్ మోటార్లను అటవీ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే పరిస్థితుల దృష్ట్యా, భవిష్యత్తు అవసరాల కోసం సహజ నీటి వనరులను సంరక్షించడం అత్యంత ముఖ్యం. అందువల్ల వాగుల్లో అక్రమ ఇసుక తవ్వకాలు, వడపోత పూర్తిగా నిషేధించబడ్డాయి.ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ అధికారి హెచ్చరించారు. ప్రజలు నీటి వనరుల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర సీఎం సామాన్య కార్యకర్తలా మాట్లాడటం సిగ్గుచేటు...

సిద్ధిపేట బహిరంగ సభలో సీఎం రేవంత్ ప్రసంగంపై - ఎమ్మెల్యే సునీ(న్ని)తమ్మ ఫైర్...

నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

గురువారం సిద్దిపేట లో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలపై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతమ్మ నిప్పుల వర్షం కురిపించారు.ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారా...? కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మాట్లాడుతున్నారా...? అంటూ ముఖ్యమంత్రి ప్రసంగంపై ఎద్దేవ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటలో చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారా? లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, పీసీసీ నాయకుడిగా మాట్లాడుతున్నారా? అన్న అనుమానం కలుగుతోంది.సిరిసిల్ల సభలో, సిద్దిపేట సభలో ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి, కేటీఆర్ గారిని, హరీష్ రావు ని వ్యక్తిగతంగా విమర్శించడానికి సభలు పెట్టినట్లుగా ఉంది. ఆ సభల వల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనం ఏమిటి?– తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమైన కేసీఆర్ ని, కనీసం ఆయన వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా వ్యక్తిగతంగా దూషించడం మీ సంస్కారాన్ని తెలియజేస్తోంది.– గతంలో కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేశారు. కానీ నిన్న మీ క్యాబినెట్ మంత్రి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.89 వేల కోట్ల వ్యయం జరిగిందని చెప్పారు.– వందల ఎకరాల ఫామ్‌హౌస్ గురించి మాట్లాడారు. అసెంబ్లీలో విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మరి ఇప్పటివరకు ఆ విచారణ ఏమైంది? ఆ ఆరోపణలపై మీ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది?– ప్రతిరోజూ కొత్త ఆరోపణలు చేయడం, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించడం తప్ప మీరు చేస్తున్నదేమిటి?– రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానం చెప్పకుండా ఎన్ని రోజులు ఈ డైవర్షన్ రాజకీయాలు చేస్తారు?– మీరు చేసే రాజకీయాలను, మీ మాటలను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. ప్రజలకు అన్నీ తెలుసు. సరైన సమయంలో ప్రజలే మీకు సమాధానం చెబుతారు.– ప్రజలకు కావాల్సింది వ్యక్తిగత విమర్శలు కాదు.. ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి, సంక్షేమం!– ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి, జహీరాబాద్, సిద్దిపేటకు పర్యటించిన ముఖ్యమంత్రి అక్కడి ప్రజలకు ఏం చేశారు? ఏం సాధించారు?– ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేయడం తప్ప ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన పని ఏమిటి?– సిద్దిపేటలో గెలిస్తే, మంత్రి చేస్తా అని రాజకీయ ప్రలోభాలు పలకడం తప్ప ప్రజలకు ఇచ్చిన సందేశం ఏమిటి?– ఇది ప్రభుత్వ కార్యక్రమమా? కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమా? ప్రభుత్వ కార్యక్రమాల్లో వ్యక్తిగత విమర్శలు, రాజకీయ ప్రసంగాలు చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగునా?– ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి రాష్ట్ర సమస్యల గురించి, ప్రజల సంక్షేమం గురించి మాట్లాడాలి. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ప్రతిపక్ష నాయకులను తిట్టడమే తన ప్రధాన కార్యక్రమంగా పెట్టుకున్నారు.

2. మూడేళ్ల పాలనలో సాధించింది ఏమిటి?

– ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా రాష్ట్రానికి ఏం చేశారు?– గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు ఏ ప్రాంతానికి వెళ్లినా అక్కడ ఒక అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేసేవాళ్లం. నిధులు కేటాయించేవాళ్లం. ప్రజలకు పనులు చేసి చూపించేవాళ్లం.– కానీ రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా వందల కోట్లు,



వేల కోట్ల రూపాయల ప్రకటనలు చేయడం తప్ప క్షేత్రస్థాయిలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు కనిపించడం లేదు.– ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.1,000 కోట్లు ప్రకటించారు. ఆ హామీలో కనీసం వెయ్యి రూపాయలైనా ఖర్చు చేశారా?– మహిళలకు నెలకు ?2,500 ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు తులం బంగారం, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, వృద్ధులకు పెన్షన్ పెంపు వంటి హామీలపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయి.– ప్రతి పర్యటనలో భారీ ప్రకటనలు, గొప్ప గొప్ప మాటలు చెబుతారు. కానీ వాటి అమలుకు మాత్రం అడుగు ముందుకు పడదు.– మీ కొడంగల్ నియోజకవర్గం తప్ప రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు ఏం నిధులు ఇచ్చారు? ఏం అభివృద్ధి చేశారు?– ప్రజల సొమ్ముతో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ కక్ష సాధింపు వేదికలుగా మార్చడం మానుకోవాలి.

3. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బయటపెడుతున్న అవినీతి

– రేవంత్ రెడ్డి అవినీతి గురించి మేము ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి ప్రశ్నిస్తూనే ఉన్నాం. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యేలే ప్రభుత్వ అవినీతిని బయటపెడుతున్నారు.– కమీషన్లు ఇవ్వనిదే పనులు జరగడం లేదని, నియోజకవర్గాలకు నిధులు రావడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారు.– ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని, కనీసం చావులు, పుట్టుకలకు హాజరుకావడం తప్ప ప్రజలకు పనులు చేయలేకపోతున్నామని వాపోతున్నారు.– ఇప్పటివరకు ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను రాజకీయ విమర్శలుగా కొట్టిపారేశారు. ఇప్పుడు స్వయంగా అధికార పార్టీ ఎమ్మెల్యేలే మాట్లాడుతున్నారు.– మీ ప్రభుత్వంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో, కమీషన్ల దందా ఎలా సాగుతోందో మీ పార్టీ నాయకుల మాటలే స్పష్టం చేస్తున్నాయి.– సొంత కుటుంబ సభ్యులు, బంధువులకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రయోజనాలు కల్పిస్తున్నారన్న ఆరోపణలపై కూడా ప్రజలకు సమాధానం చెప్పాలి.– ముఖ్యమంత్రి! ..మీ అవినీతి గురించి ప్రతిపక్షం చెప్పాల్సిన అవసరం లేకుండా మీ పార్టీ నాయకులే ప్రజలకు చెబుతున్నారు. ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోండి.

4. ప్రతిపక్షంపై విమర్శలు తప్ప ప్రజా సమస్యలపై మాట్లాడరా?

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న చేసిన గంటసేపు ప్రసంగాన్ని పరిశీలిస్తే అందులో దాదాపు 59 నిమిషాలు కేసీఆర్ గారు, కేటీఆర్ , హరీష్ రావు , బీఆర్ఎస్ గురించే మాట్లాడారు.– మరి తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి ఒక్క మాటైనా మాట్లాడారా?– రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. పక్క రాష్ట్రం మన నీళ్లను తరలించుకుపోతోంది. పంటలు ఎండిపోతున్నాయి. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.– ఈ సమస్యలపై ముఖ్యమంత్రి ఏం మాట్లాడారు? రైతులకు ఏ భరోసా ఇచ్చారు? నీటి దోపిడీని అడ్డుకోవడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు?– కనీసం ఈ సమస్యల ప్రస్తావన కూడా చేయకుండా ప్రతిపక్ష నాయకులను తిట్టడానికే సమయం కేటాయించడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.– ప్రజల కష్టాలు పట్టించుకోకుండా రాజకీయ విమర్శలతో కాలం వెళ్లదీస్తే ముఖ్యమంత్రి బాధ్యతలు నెరవేర్చినట్లా?– తెలంగాణ ప్రజలకు కావాల్సింది మాటలు కాదు. చేతల్లో అభివృద్ధి, రైతులకు భరోసా, సాగునీరు, తాగునీరు, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల అమలు.

5. వ్యక్తిగత విమర్శలు, డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలి

– ముఖ్యమంత్రి ప్రతిరోజూ కేసీఆర్ ని, కేటీఆర్ ని, హరీష్ రావుని విమర్శిస్తూ కాలం గడుపుతున్నారు.– రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి ఈ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు.– మీ దగ్గర అధికారం ఉంది. మీ దగ్గర ప్రభుత్వ యంత్రాంగం ఉంది. నిజంగా అవినీతి జరిగిందని ఆధారాలు ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోండి.– మూడేళ్లుగా అధికారంలో ఉండి కూడా మాటలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఆరోపణలు చేయడం తప్ప ఏం నిరూపించారు?– ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షంపై వ్యక్తిగత దాడులు చేస్తున్నారు.– మీ రాజకీయ ప్రసంగాలకు కాంగ్రెస్ పార్టీ నిధులు వినియోగించుకోండి. కానీ ప్రజాధనంతో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ ప్రచారానికి వాడుకోవద్దు.

6. ప్రజలు ఇక భరించే పరిస్థితిలో లేరు

– రేవంత్ రెడ్డి ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.– ఓటు వేసి అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజలే ఇప్పుడు ఈ ప్రభుత్వాన్ని భరించాల్సి వస్తోందని బాధపడుతున్నారు.– పాలనలో తుగ్లక్ నిర్ణయాలు, హామీల అమలులో వైఫల్యం, అవినీతి ఆరోపణలు, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం... ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని పెంచుతున్నాయి.– ముఖ్యమంత్రి తన పదవికి ఉన్న బాధ్యతను గుర్తించాలి. ముఖ్యమంత్రి అంటే కేవలం రాజకీయ నాయకుడు కాదు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు బాధ్యత వహించాల్సిన వ్యక్తి.– ప్రజల సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుంటే ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెబుతారు.

7. ముఖ్యమంత్రికి మా హెచ్చరిక

– రేవంత్ రెడ్డి , ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు, రాజకీయ కక్ష సాధింపు మానుకోండి.– ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులు అంటూ మాట్లాడుతున్నారు. మరి ఆ కరువుతో అల్లాడుతున్న రైతులకు, వ్యవసాయ కూలీలకు మీరు ఏం చేయబోతున్నారు?– రైతులకు సాగునీరు అందించండి. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వండి. వ్యవసాయ కూలీలను ఆదుకోండి. విద్యుత్ సమస్యలనుపరిష్కరించండి.

ఆలయాలలో కార్తీక శోభ

- హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు
- పంచామృత అభిషేకాలు, చందన అలంకరణలతో ఆలయాలు కళకళ
- అన్నదాన సేవల్లో ముందున్న దాతలు, భక్తులు
- భక్తి మార్గంతో మనశ్శాంతి సాధ్యం -- పూజారి మెట్టు రాములు శర్మ
- గ్రామాల వారీగా ఉత్సాహంగా నిర్వహణ



కౌడిపల్లి నవంబర్ 21 ప్రజా జ్యోతి:

కౌడిపల్లి మండల పరిధిలో శనివారం హనుమాన్ ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయంలో పూజారి మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో ఉదయం పంచామృత అభిషేకం, చందన అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. లండన్‌కి చెందిన ఎన్నారై , ముప్పిడి సునీత ,శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు, వెల్మకన్న గ్రామావార్డు సభ్యులు మాణిక్య నవనీత అశోక్ దంపతులుఅలాగే మండల పరిధి కంచనపల్లిశ్రీ భక్త హనుమాన్ దేవాలయం వద్ద శ్రీ పట్లోరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతిరావు, లింబాద్రి రావు, బాలకిషన్ రావు ఆధ్వర్యంలోభక్తుల కు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారి మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ భగవత్ కార్యాలలో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నల్గొండలో పారిశుధ్య కార్మికురాలి పై దాడికి నిరసన

...నిందితులని తక్షణమే అరెస్ట్ చేయాలి

- సిఐటియు మెదక్ జిల్లా

నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ లోని 45 వార్డులో విధినిర్వహణలో ఉన్న పారిశుధ్య కార్మికురాలు రమణమ్మ పై దాడి చేసి, కులం పేరుతో దూశించిన వారిపై ఎస్. సి, ఎస్. టి అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని సి ఐ టీ యూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం నాడు మెదక్ పారిశుధ్య కార్మికులతో కలిసి సి ఐ టీ యూ ఆధ్వర్యంలో నిరసన అనంతరం ఏ. మల్లేశం మాట్లాడుతూ పరిశుధ్య కార్మికుల పై దాడి సరైంది కాదని విమర్శించారు. రాత్రనక పగలనక, ఎండ, వాన, చలిలో పని చేసే పారిశుధ్య కార్మికుల పై దాడి దుర్మార్గమైన చర్య అన్నారు. పారిశుధ్య నిర్వాహణలో సరిఅయిన మార్గదర్శకాలు లేన్నందున ఆ ఘటన జరిగిందన్నారు. చెత్త సేకరణ మాత్రమే కారణం. కార్మికుల పని కాగా, ఇళ్ల రిపేర్ మట్టి తదితరములు మున్సిపల్ వాహనాల్లో వేయడాన్ని నిషేడించాలని ఏ. మల్లేశం డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచకపోవడం చే ఉన్న కార్మికుల పైనే పని భారం పెరుగుతున్నదన్నారు. కార్మికుల శ్రమకు తగ్గ వేతనాలు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని విమర్శించారు. నల్గొండ ఘటనను మానవతా వదులంతా ఖండించాల్సిన అవసరం ఉదన్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ పట్టణ మునిసిపల్ యూనియన్ నాయకులు రాజశేఖర్, బద్రి, పోచయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా కైశిక ద్వాదశి వేడుకలు

వెల్మకన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కౌడిపల్లి నవంబర్ 21 ప్రజా జ్యోతి:

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలోని శ్రీరాయగిరి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం కైశిక ద్వాదశి పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు శ్రీమాన్ మంగళగిరి అనంత కృష్ణ, ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రబంధ పారాయణం, కైశిక ద్వాదశి మహోత్సవం, నంబాడువాన్ ఆచార్యుల చరిత్ర విశేషాల పారాయణం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తాయి. అనంతరం శ్రీలక్ష్మీనారాయణుల హవనం భక్తిపూర్వకంగా నిర్వహించారు. సాయంత్రం బృందా దామోదరుల కల్యాణ మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలు, పారాయణాలు, హోమ కార్యక్రమాలతో వెల్మకన్న గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్న గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్, గ్రామ పెద్దలు రెడ్డి నర్సింలు, విఠల్, బాల్ లింగం, భూమయ్య, కారోబార్ నాగభూషణం, రామలింగం, మంగళగిరి మధురవాణి మురళీధర్ (కన్నయ్య కుమారి), మంగళగిరి అనంతమ్మ, మలిపెద్ది సునీత శ్రీనివాస్, మంగళగిరి యాదమ్మ, తులసి సరస్వతి, ధర్మపురి జయశ్రీ, మలిపెద్ది అనంతమ్మ, కన్నమల్ల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల కిటికీ జాలి ఏర్పాటు కు సర్పంచ్ సహకారం

కౌడిపల్లి నవంబర్ 21 ప్రజా జ్యోతి:

ఈ నెల 13 వ తేదీన వెల్మకన్న పాఠశాల లో బాలల గ్రామసభ నిర్వహించిన విషయం తెలిసిందే. దోమల వల్ల ఇబ్బంది ఉందని కిటికీలకు దోమల జాలి ఏర్పాటు చేయగలరని గ్రామ సర్పంచ్ కుమ్మరి శివలీల సతీష్ ను బాల గ్రామసభ లో దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి వారం రోజుల్లో దోమల జాలిని బిగిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం గ్రామ సర్పంచ్ కుమ్మరి శివలీల సతీష్ గారు ఈ రోజు కిటికీలకు దోమల జాలిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎచ్ ఏం సరోజ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి లోఎఫ్ పి జి ఏ కనెక్ట్-2026 సమ్మేళనం

- ఎఫ్ బి జి ఏ సాంకేతిక పరిజ్ఞానంపైపరిశ్రమ

- విద్యాసంస్థల సమ్మేళనాన్ని నిర్వహించిన బి వి ఆర్ ఐ టి

నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బి వి ఆర్ ఐ టి), నర్సాపూర్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో ఎఫ్ పి జి ఎ కనెక్ట్ - 2026 పేరుతో ఎఫ్ బి జి ఏ సాంకేతిక పరిజ్ఞానంపైపరిశ్రమ--విద్యాసంస్థల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో ఫీల్డ్ ప్రోగ్రామబుల్ గేట్ అర్రేస్ (ఎఫ్ బి జి ఏ లు) ప్రాధాన్యత, వాటి విస్తృత వినియోగాలు, భవిష్యత్తు అవకాశాలపై చర్చించేందుకు ఈ కార్యక్రమం పరిశ్రమ నిపుణులు మరియు విద్యారంగ ప్రముఖులను ఒకే వేదికపైకితీసుకువచ్చింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంజయ్ చురివాలా , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, (ఏ ఎం డి) -- అడాప్టివ్ అండ్ ఎంబెడెడ్ కంప్యూటింగ్ గ్రూప్ కి సంస్థ తరఫున ఘన స్వాగతం పలికారు. ఏ ఎం డి సంస్థలో ఆయన నిర్వహిస్తున్న ఉన్నత బాధ్యతలు, ఎఫ్ బి ఏ సాంకేతిక పరిజ్ఞాన రంగంలో ఆయనకున్న విశేష అనుభవం ఈ కార్యక్రమానికి విలువైన పరిశ్రమ దృక్పథాన్ని అందించాయి.అదేవిధంగా, డా. ముద్దసాని సత్యనారాయణ , పి హెచ్ డి., సహ వ్యవస్థాపకులు మరియు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, వానిక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ని కూడా సంస్థ తరఫున సాదరంగా ఆహ్వానించారు. వారి హాజరు మరియు పరిశ్రమ అనుభవం ఈ సమ్మేళనానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చాయి.పరిశ్రమ మరియు విద్యాసంస్థల మధ్య పరస్పర



సంబంధాలను బలోపేతం చేయడం, అభివృద్ధి చెందుతున్న ఎఫ్ పి జి ఏ సాంకేతికతలు, వాటి పారిశ్రామిక అనువర్తనాలు,భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే అవకాశాలపై విజ్ఞానాన్ని మరియు అనుభవాలను పంచుకోవడానికి ఒక వేదికను కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఎఫ్ పి జి ఏ కనెక్ట్- 2026 ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన సాంకేతిక విద్య, నూతన ఆవిష్కరణలు, ప్రయోగాత్మక అభ్యసనం మరియు పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంలో తమ నిబద్ధతను బి వి ఆర్ ఐ టి మరోసారి చాటుకుంది.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డా. లక్ష్మీపతి, ఈ సి ఈ విభాగాధిపతి డా. సంజీవ రెడ్డి, ప్రొఫెసర్ మరియు డీన్ -- ఇన్నోవేషన్ డా. ఎం.సి. చిన్నయ్య ఏ ఎన్ డి ప్రతినిధుల బృందంతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.మైక్రో చీప్ సీనియర్ డైరెక్టర్ చౌదరి మన్సూరి, ఇంటెల్ డా. వై. అవినాష్, లాటిస్ సెమీకండక్టర్స్



నుండి భాస్కర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో జనరల్ మేనేజర్ బాపిరాజు , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ తమ సహకారాన్ని అందించారు. ఈ సీ ఈ విభాగానికి చెందిన డా. ముదస్సర్ బాషా, డా. దివ్యవాణి, జె. కిషోర్, ఎం. అనూష మరియు టి.పి. కౌసల్య నందన్, ఈ సి ఈ విభాగ టీచర్లు మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ సమన్వయంతో కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించి, కార్యక్రమ విజయానికి విశేష కృషి చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విశిష్ట అతిథులకు, ఏ ఎం డి ప్రతినిధుల బృందానికి, కళాశాల యాజమాన్యానికి మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించలి.....

- కళాశాలను సందర్శించిన యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు.....

కొల్చారం, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)





మెదక్ జిల్లా కొల్చారం మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ను యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జగన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో చలా సమస్యలు వున్నాయని అధికారులు ఎవరు కూడ పరిష్కరించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలు మార్లు అధికారులకు చెప్పిన పెడ చెవిన పెడుతున్నారని అన్నారు. కళాశాలలో తగడానికి వాటర్ లేకపోవడం నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కళాశాల మైదానంలో చెత్త చెదారం , రాళ్ల గుట్టలు వుండటం వల్ల విద్యార్థులు ఆటలకు దూరంగా ఉండటం జరుగుతుందని ఆయన అన్నారు. కళాశాలలో వాష్ రూమ్స్ సరిగ్గ లేకపోవడం , వంట సమస్యలు చాలా వున్నాయని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం చూపాలని లేని పక్షంలో విద్యార్థులతో ధర్నాలు, రాస్తారోకోలు, నిర్వహిస్తమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు తేజ, వంశి, క్రిష్ణ పాల్గొన్నారు.

75వ భారత రాజ్యాంగంపై సెమినార్‌కు సర్పంచ్ బి. శ్రీహరికి ఆహ్వానం

హత్నూర 21నవంబర్ (ప్రజాజ్యోతి)



దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఎఫ్) హత్నూర మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 26న దౌల్తాబాద్‌లో నిర్వహించనున్న “75 ఏళ్ల భారత రాజ్యాంగం బహుజనుల స్థితిగతులు అనే అంశంపై ప్రత్యేక సెమినార్‌కు హాజరు కావాలని గుండ్ల మాచనూరు గ్రామ సర్పంచ్ బి.శ్రీహరిని డీజేఎఫ్ ప్రతినిధులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా సెమినార్ ఉద్దేశాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బహుజనులు, దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై నిర్వహించనున్న చర్చల వివరాలను ఆయనకు వివరించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బహుజనులు,దళితుల హక్కులు,సాధించిన ప్రగతి,నేటికీ ఎదురవుతున్న సమస్యలపై చర్చించడం ఈ సెమినార్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, బహుజనులు,దళిత సంఘాల నాయకులు,మేధావులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ రాష్ట్ర నాయకుడు మీనంపల్లి కిషన్ రావు , ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు ముక్కగల్ల యాదన్న,మండల అధ్యక్షుడు మద్దెల పొచన్న, మండల ప్రధాన కార్యదర్శి పరమేష్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మాచునూరు కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు అవగాహన సదస్సు

- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి

జహీరాబాద్, నవంబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి మాచనూర్ లో గల కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు కవితా దేవి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, సీనియర్ సివిల్ జడ్జినిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాల పై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించి చక్కగా చదువుకోవాలని, పెద్దలను తోటి వారిని గౌరవించాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియజేశారు. విద్యార్థిను లకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఉపాధ్యాయు లు మనకు దిశా నిర్దేశ కులని, వారిని గౌరవించడం మన విధి అని తెలియ జేసారు. ప్రతి విద్యార్థి ఒక లక్షాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష సాధనకు ఉపాధ్యాయు ల సహకారం తీసుకుని అని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. బాల కార్మిక నిరోధక చట్టం విద్యార్థులకు తెలియజేసారు. కార్యక్రమంలో న్యాయ వాదులు ప్రధానోపాధ్యా యులు మరియు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







రోడ్డు గుంతలో పడి బోల్తాపడ్డ ఇటుకల ట్రాక్టర్

- ఐనోల్ నడిరోడ్డుపై ప్రమాదం.. మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్



పటాన్‌చెరు (ప్రజాజ్యోతి):

అధికారుల నిర్లక్ష్యానికి రహదారులపై ఏర్పడిన గుంతలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఐనోల్ నడిరోడ్డుపై భారీ గుంతల కారణంగా ఇటుకల ట్రాక్టర్ బోల్తాపడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. రహదారిపై గుంతలను పూడ్చడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో వాహనదారుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఐనోల్ గ్రామ నడిరోడ్డుపై ఇటుకలతో వెళ్తున్న ట్రాక్టర్ భారీ గుంతలో పడటంతో వెనుక టైరు విరిగిపోయి వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. రహదారిపై ఏర్పడిన గుంతలే ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

గుంతలతో ప్రయాణం నరకప్రాయం



ఐనోల్ గ్రామ ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

ప్రజల రాకపోకలకు కీలకమైన రహదారిపై కనీస మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఐనోల్ నడిరోడ్డులోని గుంతలను తక్షణమే పూడ్చడంతో పాటు పూర్తిస్థాయి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

దౌల్తాబాద్ లో బ్రహ్మంగారి జయంతి వేడుకలు

హత్నూర 21నవంబర్ (ప్రజాజ్యోతి)

మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో శనివారం నాడు ఓం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 418 లో జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓం విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శేఖర్ చారి మాట్లాడుతూ సర్వ మానవాళికి మార్గ నిర్దేశనం చేసి కాలజ్ఞానం బోధించిన వీరబ్రహ్మేంద్రస్వామి వారు అందరికీ ఆరాధ్యదైవం అన్నారు. దౌల్తాబాద్ పరిసర ప్రాంతాల్లో మాకు స్థలం అవ్వగానే బ్రహ్మంగారి ఆలయం నిర్మించి ఈ ప్రాంతం భక్తులకు స్వామి వారి దర్శనం వహించేందుకు సంఘం ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఓం విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శేఖర్ చారి, కార్యదర్శి కరుణాకర్ చారి,మల్లికార్జున్ చారి, ప్రభు చారి, ఆగమయ్య చారి, శివ చారి, తదితరులు పాల్గొన్నారు.



మేడికుంద గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా ప్రక్రియ ప్రారంభం.

వట్టిపల్లి నవంబర్ 21 ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలశేమేడికుందలో నేడు గ్రామపంచాయతి కార్యాలయం వద్ద రేషన్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబ యజమానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా వర్తించ డానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి చంద్రకళ ఆధ్వర్యంలో గ్రామ సెక్రెటరీ శ్రీ చరణరాజ్ గారు వ్యక్తిగత బీమా వివరాలు అప్ లోడ్ చేయడం జరిగింది. అర్హులు తప్పక సద్వినియోగం చేసుకోవాని సర్పంచ్ అభిప్రాయ పడ్డారు. ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, మాజీ సర్పంచ్ నాగయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..



కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ పాండు

విద్యార్థుల వసతులు, కార్యాలయాల నిర్వహణపై ఆరా

అందోల్ నవంబర్ 21, (ప్రజా జ్యోతి):

జోగిపేట పట్టణంలో శనివారం అదనపు కలెక్టర్ పాండు పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా నర్సింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఎస్టీ హాస్టల్‌తో పాటు ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయా సంస్థల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, కార్యాలయాల నిర్వహణ తీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరును స్వయంగా పరిశీలించడంలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), మంత్రి వ్యక్తిగత సహాయకుడు హన్మాండ్లు, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, తహసీల్దార్ మధుకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్యతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి 418వ జయంతి వేడుకలు

- ఉయ్యాల వేడుకలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

అందోల్, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):

జోగిపేట పట్టణంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారి 418వ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉయ్యాల వేడుకతో పాటు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన 12 వ్రత పీటల వద్ద 12 జంటల దంపతులు వ్రతాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి. నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, బిర్ల శంకర్, కరుణాకర్, పట్టణ ప్రముఖులు ప్రభాత్ కుమార్, బేలూరు రవీందర్, సంగమేశ్వర్, రమణయ్య, బాబా గౌడ్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.





హలో నేతన్న.. చలో చేనేత భవన్

- తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు (టి ఆర్ పి ఎస్)

- వల్లకాటి రాజ్ కుమార్

నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఈనెల 23 సోమవారం ఉదయం 11 గంటలకు చేనేత కార్మికుల పెన్షన్ మరియు బీమా , సహకార సంఘాలు వంటి వివిధ అంశాలపై హైదరాబాదులోని నాంపల్లి చేనేత భవన్ లో ఉన్నతాధికారులను కలవనున్న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘంఅధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ఈ సందర్భంగామెదక్ జిల్లా వ్యాప్తంగా పద్మశాలీల ,చేనేత సహకారసంఘాల చైర్మన్లు పాలకవర్గం, పద్మశాలీలు, చేనేత కార్మికులు అందరూ ట్యాంక్‌బండ్ జలదృశ్యం వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహానికి పూలమాల వేసి నాంపల్లి చేనేత భవన్ కు బయలుదేరనున్నాము. కాబట్టి అందరూ దయచేసి ఉదయం 10.30 వరకు అక్కడికి రాగలరనీ రాష్ట్ర పద్మశాలిసంఘంఅధ్యక్షులు రాజకుమార్ తెలియజేశారు.



బృందావన్ కాలనీలో కార్తీకమాస వనభోజనాలు

ప్రత్యేకంగా హాజరైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

అందోల్, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు బృందావన్ కాలనీలో శనివారం కార్తీకమాస వనభోజనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులంతా ఒకచోట చేరి ఆధ్యాత్మిక వాతావరణంలో వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ అల్లే శ్రీకాంత్, కార్యదర్శి బసవ సత్యప్రకాష్‌తో పాటు కాలనీ సభ్యులు వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ అల్లే మంజుల శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, బృందావన్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు జీవిత బీమా భరోసా

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాను

సద్వినియోగం చేసుకోవాలి:- ఎంపీడీవో శంకర్

అందోల్, నవంబర్ 21, (ప్రజా జ్యోతి):

కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం ఎదురైతే ఆ కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నం కాకుండా అండగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప భరోసాగా నిలవనుంది. అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించే ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చౌటకూర్ మండల ఎంపీడీవో శంకర్ పిలుపునిచ్చారు.చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ.. కుటుంబానికి అండగా ఉండే పెద్ద వ్యక్తికి అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు రూ. 5 లక్షల బీమా పరిహారం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు



కలిగిన అర్హులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగిన అర్హులు అవసరమైన వివరాలతో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ప్రభుత్వ సంకల్పంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.అనంతరం గ్రామంలో బీమా నమోదు ప్రక్రియను ప్రారంభించారు. అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కుటుంబ భవిష్యత్తుకు భీమా భరోసా పొందాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



రజనీ గోపాల్, పంచాయతీ కార్యదర్శి అలేఖ్య, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్, మేనక, గణేష్, జీవవైవిధ్య పరిరక్షణ కమిటీ సభ్యుడు మూడ్ శివాజీ, బైరు బాలమణి, మాజీ సర్పంచ్ కుమ్మరి సాయిలు, రవీందర్ కార్బరి, మాజీ వార్డు సభ్యుడు దుర్వాస్, జైల్ సింగ్, శ్రీనివాస్, అభిలాష్, ఆనంద్, ఆంజనేయులు, అశోక్, రూప్ల, పాండ్యా, సురేష్, రాజు, ఆశా కార్యకర్త మౌనిక, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్ కార్మికులకు ప్రతినెల 7వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలి

- 21వ తేదీ దాటినా అక్టోబర్ నెల జీతం ఇవ్వనీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

- సిఐటీయు ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ కి వినతి

జహీరాబాద్, నవంబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్)



ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెలా ఏడో తేదీ లోపు వేతనాలు చెల్లించాలని అలా చెల్లించక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి, హాస్పిటల్ యూనియన్ (సిఐటీయు) అధ్యక్షులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ సమస్యపై సిఐటీయు ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపర్డెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తూ ప్రతి నెలా వేతనాలు 20వ తేదీ తర్వాతనే ఇస్తూ ఇబ్బందు లకు గురి చేయడం సరైనది కాదని ప్రతినెల ఏడో తేదీ లోపు వేతనాలు చెల్లించా లని లేని పక్షంలో కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా వేతనాలు సరైన సమయా నికి రాకపోవడంతో కార్మికులు తీవ్రఇబ్బందులు గురవుతున్నారని డ్యూటీకి వచ్చేందుకు వెళ్లేందుకు కుటుంబ పోషణకు ఇబ్బందిగా మారిందని ఈ సమస్యను తక్షణమే పరిష్క రించాలని ప్రతి నెల 7వ తేదీలోపు వచ్చేలా చర్యలు తీసుకోవాలని పక్షంలో ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) జహీరాబాద్ హాస్పిటల్ కమిటీ అధ్యక్షుడు బండి సుధాకర్ నాయకులు వసీం, పవన్, కృష్ణ, రాణి, పుష్పము, మారుతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపూర్‌లో ఇంకుడు గుంత నిర్మాణానికి భూమిపూజ

కల్హేర్, నవంబర్ 21: ప్రజా జ్యోతి



కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో నీటి సంరక్షణలో భాగంగా ఇంకుడు గుంత నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం ఈ నిర్మాణం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తుకారాం పటేల్, పంచాయతీ కార్యదర్శి టీఏ బన్సీలాల్, మెట్టు శ్రీనివాస్, విట్టల్, నారాయణ, హన్మంత్ రెడ్డి, నర్సింలు, మల్లయ్యతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి

- మహానంది ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక దర్శనం

కల్హేర్, నవంబర్ 21, ప్రజాజ్యోతి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా గోవిందపల్లి గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి కుమార్తె వివాహ వేడుకలు సిరివెళ్ల మండలంలోని బి9 కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి కల్హేర్ మండలం మాజీ జెడ్పీటీసీ జి. నరసింహారెడ్డి తన సతీమణి సునీతతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో పాటు సంగారెడ్డి టూ టౌన్ ఎస్సై మధుసూదన్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి, సువర్ణ, ప్రతాపరెడ్డి, శోభ, సంతోష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బిన్నీ, గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మహానంది ఆలయాన్ని మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.



కబ్జాదారుల గుండెల్లో రెవెన్యూ 'పవర్' ఫీవర్!

--ఐలాపూర్ చిన్న తండాలో 75 అక్రమ నిర్మాణాలు నేలమట్టం

--రెవెన్యూ, జీహెచ్ఎంసీ సంయుక్త మెరుపు దాడి..- -భారీ పోలీసు బందోబస్తు మధ్య బుల్డోజర్లతో కూల్చివేత

- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం..- ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అధికారుల హెచ్చరిక











పటాన్‌చెరు (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ భూములపై కన్నేస్తే ఇక కబ్జాదారుల ఆటలు సాగవని రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు స్పష్టం చేశారు. విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించి రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కొరడా ఝళిపించారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఐలాపూర్ చిన్న తండాలో శనివారం తెల్లవారుజామున భారీ స్థాయిలో కూల్చివేతల ఆపరేషన్ చేపట్టారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ బుల్డోజర్లను రంగంలోకి దించి ప్రభుత్వ భూముల్లో నిర్మించిన 75 అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాదారుల చెర నుంచి కాపాడేందుకు అధికారులు చేపట్టిన ఈ మెరుపు దాడి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

తెల్లవారుజామునే ఆపరేషన్ క్లీన్

అమీన్ పూర్ పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ భూములపై కబ్జాదారుల కన్ను పడింది. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాల్లో బేస్‌మెంట్లు, ప్రహరీ గోడలు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముందస్తు ప్రణాళికతో శనివారం తెల్లవారుజామునే భారీ యంత్రాలు, జేసీబీలు, వందలాది మంది పోలీసు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆకస్మికంగా చేపట్టిన ఈ చర్యతో అక్రమ నిర్మాణదారులు ఉలిక్కిపడ్డారు.

పోలీసు పహారాలో బుల్డోజర్ల గర్జన

కూల్చివేతల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి కూల్చివేతలకు ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టారు. అనంతరం జేసీబీలతో అక్రమంగా నిర్మించిన బేస్‌మెంట్లు, ప్రహరీ గోడలు, ఇతర కట్టడాలను తొలగించారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 75 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు అధికారులు వెల్లడించారు.

కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన 75 అక్రమ కట్టడాలను సంయుక్తంగా గుర్తించి పూర్తిస్థాయిలో కూల్చివేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కూల్చివేతలతో పాటు బాధ్యులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రావణి, పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న - ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్



జహీరాబాద్, నవంబర్ 20(.ప్రజా జ్యోతి న్యూస్)

శుక్రవారం నియోజకవర పట్టణం లోని న్యాల్కల్ మండలం గుంజేటి గ్రామ సర్పంచ్ దేశ్ శెట్టి పాటిల్ కార్యాలయమైన జ్జి కే కన్స్ట్రక్షన్స్‌లో నిర్వహించిన లక్ష్మీ పూజ కార్యక్రమంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మాట్లాడుతూప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియా లని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాను అని అన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా, ఐకమత్యంతో, సిరిసంపద లతో వర్ధిల్లాలని, చెదుతొలగి మంచి జరగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, తుమ్మన్ పల్లి సర్పంచ్ సోహేల్, శశి వర్ధన్ రెడ్డి, జుబేర్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమతుల్య ఆహారం ఉజ్వాల భవితకు సోపానం

- రేపటి తరం బలం నేటి పౌష్టికాహారం

బీరంగూడ లో విద్యార్థుల అవగాహన ర్యాలీ

- కలసికట్టుగా ఆరోగ్య సందేశాన్ని పంచుదాం

పండ్లు కూరగాయలు పాలు

చురుకైన జీవనశైలి వైపు అడుగులు

పటాన్ చెరు(ప్రజాజ్యోతి)

సమాజాన్ని నిశ్శబ్దంగా కబళిస్తున్న ఆరోగ్య ముప్పుపై సాయి హై స్కూల్ విద్యార్థులు కదం తొక్కారు.అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ సాయి హై స్కూల్ విద్యార్థులు జంక్ ఫుడ్ అనే విషపూరిత అలవాట్లకు, పరిసరాల అపరిశుభ్రత అనే ప్రమాదకర శత్రువుకు చెక్ పెట్టేందుకు విద్యార్థులు శనివారం ఉదయం బీరంగూడ వీధుల్లో న్యూట్రిషన్ అవేర్నెస్ ర్యాలీ పేరుతో భారీ చైతన్య యాత్రను నిర్వహించారు. ఆరోగ్యకరమైన తెలంగాణ అనే నినాదంతో విద్యార్థులు ప్లకార్డులు చేత బూని కవాతు నిర్వహించారు. లక్ష్మీ సాయి మెడోస్ జయలక్ష్మి నగర్ సాయి నగర్ కాలనీల గుండా ర్యాలీ నిర్వహించారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ.. నేటి తరం బలంగా ఉంటేనే రేపటి భవిష్యత్తుకు సురక్షితంగా ఉంటుందని అందుకు సమతుల్య ఆహారమే అసలైన ఆయుధమని ఆయన స్పష్టం చేశారు. అనారోగ్యాన్ని తెచ్చిపెట్టే ఆహారానికి దూరంగా ఉంటూ, బలాన్ని ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆయన తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సంపూర్ణ ఆరోగ్య రక్ష అని అన్నారు. ఆహారం ఏ కాదు మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే రోగాల బారి నుండి తప్పించుకోగలమని స్థానికులకు ఇషా నిర్దేశం చేశారు. చిన్న వయసులోని సమాజ శ్రేయస్సుకోసం విద్యార్థులు చేపట్టిన ఈ అవగాహన ర్యాలీ కాలనీవాసులను విశేషంగా ఆకట్టుకుందని ఆయన అన్నారు.



ఆన్‌లైన్ గేమ్స్ యూడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- తెలియని లింక్‌లు క్లిక్ చేయవద్దు..

ఓటీపీ ఎవరికీ చెప్పవద్దు: సీఐ వెంకట్‌రెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 21, ప్రజాజ్యోతి:



కంట్రి సర్కిల్ పరిధిలోని ప్రజలు మొబైల్ ఫోన్లలో ఆన్‌లైన్ గేమ్స్ ఆడే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. ప్రస్తుతం చాలామంది మొబైల్ ఫోన్లలో లూడోతో పాటు వివిధ రకాల ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతున్నారని, ఈ గేమ్స్ మధ్యలో వచ్చే ప్రకటనల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.గేమ్స్ ఆడుతున్న సమయంలో మధ్య మధ్యలో వచ్చే స్క్రోలింగ్ యాడ్స్‌లో 'మీరు గెలిచారు', 'బహుమతి పొందండి', 'ఈ లింక్‌పై క్లిక్ చేయండి' వంటి సందేశాలు కనిపిస్తుంటాయని, వాటిని నమ్మి ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని సూచించారు. తెలియని వ్యక్తులు పంపించే లింక్‌లు, ఏపీకే (ఆపీక్) ఫైళ్లను డౌన్‌లోడ్ చేయకూడదన్నారు.అలాగే గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ (ఓటీపీ) అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని, వ్యక్తిగత ఫొటోలు, బ్యాంకు వివరాలు, ఇతర ప్రైవేట్ సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ఎరలు వేసి ప్రజలను మోసం చేసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సీఐ వెంకట్‌రెడ్డి కోరారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండి, తమ వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం



సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు వచ్చే నెల 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి సంగారెడ్డిలో పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీ చంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో పెండింగ్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాజీ పడదగిన కేసులను గుర్తించి, వాటి వివరాలను సిద్ధం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యంగా చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, కుటుంబ వివాదాలు, సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్‌కు తీసుకువచ్చేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల అంగీకారంతో కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. దీనివల్ల కక్షిదారులకు సమయం, న్యాయపరమైన ఖర్చులు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాల మధ్య సఖ్యత ఏర్పడుతుందని పేర్కొన్నారు. పోలీసు అధికారులు తమ పరిధిలోని కేసుల కక్షిదారులను సంప్రదించి, లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించాలని సూచించారు. లోక్ అదాలత్‌కు హాజరయ్యే కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కేసుల వివరాలను సక్రమంగా సిద్ధం చేసి సంబంధిత న్యాయస్థానాలకు అందజేయాలని తెలిపారు."రాజీ మార్గమే ఉత్తమ మార్గం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు న్యాయ సేవాధికార సంస్థ, పోలీసు శాఖ సమన్వయంతో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.జాతీయ లోక్ అదాలత్‌లో ప్రజలు తమ పెండింగ్ వివాదాలను రాజీ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవానీ చంద్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, సంగారెడ్డి, నారాయణఖేడ్, జహీరాబాద్, ఆర్.సి.పురం డిప్యూటీ సూపరింటెండెంట్లు ఆఫ్ పోలీస్, డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, గవర్నమెంట్ ప్లీడర్, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత న్యాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి..

తల్లిదండ్రులకు సర్పంచ్ కోడి గంగారం విజ్ఞప్తి

కల్హేర్, నవంబర్ 21: ప్రజాజ్యోతి

బాలల భవిష్యత్తు కోసం.. పోలియో రహిత భారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కల్హేర్ గ్రామ సర్పంచ్ కోడి గంగారం తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుంచి కల్హేర్ గ్రామపంచాయతీ కార్యాలయం, సీహెచ్‌సీ ఆసుపత్రి వద్ద పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. రెండు చుక్కలు చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పి. మహేష్ మాట్లాడుతూ.. నేటి చిన్నారులే రేపటి నవ భారత నిర్మాతలని, భావితరాల ఆరోగ్య పరిరక్షణ మనందరి బాధ్యతగా భావించాలని అన్నారు. చిన్నారుల ఆరోగ్యమే గ్రామ అభివృద్ధికి పునాది అని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమ వివరాలు:

- తేదీ: 22-11-2026, ఆదివారం- సమయం: ఉదయం 7 గంటల నుంచి- వేదిక: గ్రామపంచాయతీ కార్యాలయం, సీహెచ్‌సీ



ఆసుపత్రి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ కోడి గంగారం, ఉపసర్పంచ్ పి. మహేష్ పిలుపునిచ్చారు.

ఐదో వార్డులో తాగునీటి పైపులైన్ లీకేజీ

- నెలల తరబడి మరమ్మతులకు నోచుకోని వైనం..

లీకేజీ నీటిని తాగుతున్న కుక్కలు

కల్హేర్, నవంబర్ 21: ప్రజాజ్యోతి

మండల కేంద్రమైన కల్హేర్ గ్రామంలోని ఐదో వార్డులో మంచినీటి సరఫరా పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీ సమస్య స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గత కొన్ని నెలలుగా పైపులైన్ నుంచి నీరు లీకవుతూ రోడ్డుపై నిల్వ ఉంటున్నప్పటికీ సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ నుంచి వెలువడుతున్న నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో కుక్కలు, ఇతర జంతువులు ఆ నీటిని తాగుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇదే పైపులైన్ ద్వారా ఇళ్లకు మంచినీరు సరఫరా అవుతుండటంతో లీకేజీ కారణంగా నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీటి వల్ల అతిసారం, జ్వరాలు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.ఈ సమస్యను గతంలోనే స్థానిక వార్డు సభ్యుడి దృష్టికి తీసుకెళ్లి పలుమార్లు విన్నవించినప్పటికీ ఇప్పటివరకు మరమ్మతు పనులు చేపట్టకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందించి ఐదో



వార్డులోని పైపులైన్ లీకేజీని వెంటనే అరికట్టి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కల్హేర్ మండలంలో పల్స్ పోలియోకు సర్వం సిద్ధం

- 2,200 మంది చిన్నారులకు పోలియో చుక్కలు..

20 కేంద్రాల ఏర్పాటు

కల్హేర్, నవంబర్ 21: ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలంలో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేశారు. కల్హ్ ర్ మండల వైద్యాధికారి డాక్టర్ జెబా షహమీన్ శనివారం మాట్లాడుతూ .. మండలవ్యాప్తంగా ఏడాది నుంచి ఐదేళ్లలోపు వయసున్న సుమారు 2,200 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం మొత్తం 20 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు పర్యవేక్షణ నిమిత్తం రెండు రూట్లను కేటాయించినట్లు వెల్లడించారు.తల్లిదండ్రులు తమ చిన్నారుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ జెబా షహమీన్ విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.



ఏ.ఎస్.డీ.డీ ఓటర్లకు మరో అవకాశం కల్పించి అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చాలి

- బీఎల్ఏలు, బీఎల్ఓ సూపర్వైజర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి


- జిల్లాలో 2,98, 278 ఏ.ఎస్.డీ.డీ ఓటర్ల గుర్తింపు

- కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :--

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఏ.ఎస్.డీ.డీ జాబితాలో ఉన్న ఓటర్లకు మరో అవకాశం కల్పించి, అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.శనివారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఏ.ఎస్.డీ.డీ ఓటర్ల గుర్తింపు, ధ్రువీకరణ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు, బీఎల్ఓ సూపర్వైజర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. చిరునామా, ఆధార పత్రాలు లేని నిరాశ్రయుల విషయంలో బీఎల్ఓలు నిర్వహించే క్షేత్రస్థాయి పరిశీలన నివేదికలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఫారం-6 సమర్పించిన ఓటర్లు మళ్లీ ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.అందిన దరఖాస్తుల్లోని అర్హతలు, ఇతర వివరాలను సంబంధిత ఈఆర్ఓలు పరిశీలించి పరిష్కరించాలని, అర్హత నిర్ధారణ అనంతరం ఆమోదించిన ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అటువంటి ఓటర్లకు గతంలో కేటాయించిన ఎపిక్ (ఈపిఐసి) నంబర్‌ను తిరిగి కేటాయించాలని తెలిపారు. సంబంధిత ఓటర్లు తమ బీఎల్ఓలను సంప్రదించి అవసరమైన ఫారాలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగించబడకూడదనే లక్ష్యంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏ.ఎస్.డీ.డీ జాబితాలో ఉన్న ఓటర్లకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా సంబంధిత ఓటర్లకు తాజాగా ఎన్యూమరేషన్ ఫారంతో పాటు అనెక్సర్-బి, అనెక్సర్-సి ఫారాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 2,98,278 ఏ.ఎస్.డీ.డీ ఓటర్లను గుర్తించినట్లు తెలిపారు. ఈ జాబితాలో ఉన్న వారిలో అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగించబడితే, వారికి మరో అవకాశం కల్పించి ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ.ఎస్.డీ.డీ జాబితాలో ఉన్న సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా, ఎస్ఎంఎస్, వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.జిల్లాలో ఫారం-6, ఫారం-6ఏ, ఫారం-7, ఫారం-8లకు సంబంధించి మొత్తం 11,503 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, ఈఆర్ఓలు, ఎన్నికల విభాగం సిబ్బంది





తదితరులు పాల్గొన్నారు.